



# మొదటి ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్

మరియా –బల్గేరియా

సంపాదకుని సందేశం : ఈ వారం మిషన్ కథ బల్గేరియాలోని సోఫియాలో ఉన్న "కలరల్‌ఫుల్ హోప్ " అనే సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్‌గార్టెన్ గురించి.

ఈ కిండర్గార్టెన్, ఈ త్రిమాసపు పదమూడవ సబ్బాతు కానుకలలో కొంత భాగాన్ని అందుకుంటుంది. దీనిని క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుక అని కూడా పిలుస్తారు.

మరియా కొడుకు వయసు మూడు సంవత్సరాలు, మరియు ఆమె అతన్ని బల్గేరియాలోని ప్రభుత్వ కిండర్‌గార్టెన్‌ను పంపడానికి ఇష్టపడలేదు. కానీ వేరే మార్గం లేదు. అక్కడ సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ కిండర్‌గార్టెన్‌లు లేవు, ఏమి చేయాలో ఆమెకు అర్థం కాలేదు.ఆమె ప్రసూతి సెలవులు ముగింపుకు వస్తున్న కొలదీ, మరియా ఆలోచనలు పగలు రాత్రి ఆందోళనలతో నిండిపోయాయి. బల్గేరియాలో ధారాళమైన ప్రసూతి సెలవు విధానం ఉండటంతో, ఆమె తన కొడుకుతో మూడు సంవత్సరాలు ఇంట్లోనే ఉండగలిగింది.

ఒక ఆర్థిక సంస్థలో పనిచేయుచున్న ఆమె, త్వరలో తన ఉద్యోగానికి తిరిగి వెళ్లవలసి ఉంటుంది. ఆమెకు తన సహోద్యోగులు, జీతం నచ్చినప్పటికీ, తన కొడుకును ప్రభుత్వ కిండర్‌గార్టెన్‌ను పంపడానికి ఆమెకు సౌకర్యంగా అనిపించలేదు. చివరికి, నిస్సహాయ స్థితిలో, ఆమె తన భర్త తో , "నేను ఏమి చేయాలి? నేను త్వరలో ఉద్యోగానికి తిరిగి వెళ్ళాలి," అని అడిగింది.

అతను ఆమె వైపు గంభీరంగా చూసి, "దేవుడు నిన్ను స్వయంగా ఏదైనా చేయమని కోరుకుంటున్నాడని నీకు ఎప్పుడు అర్థమవుతుంది?" అని బదులిచ్చాడు.

అతని మాటలు మరియాను ఆశ్చర్యపరిచాయి. అది దేవుని స్వరం విన్నట్లుగా అనిపించింది. అతను చెప్పింది నిజమేనని ఆమెకు తెలుసు. ఆమె బల్గేరియాలో మొట్టమొదటి సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ కిండర్‌గార్టెన్‌ను ప్రారంభించవలసి ఉంది. కానీ ఎలా? అది 2016వ సంవత్సరం, మరియు బల్గేరియాలో ఏ రకమైన ఎడ్వెంటిస్ట్ పాఠశాలలు లేవు. ఆమె తన ఆలోచనను చర్చి సభ్యులతో పంచుకుంటు

న్నప్పుడు, ఒక కిండర్‌గార్టెన్ విజయవంతం కాగలదా అని కొందరు సందేహం వ్యక్తం చేశారు. "నీ సమయాన్ని వృథా చేసుకోకు,ఇది అసాధ్యం. బల్గేరియాలో అన్ని

కిండర్ గార్టెన్‌లు మరియు పాఠశాలలు ఉచితం, కాబట్టి తమ పిల్లలను కిండర్ గార్టెన్‌కు పంపడానికి ఎవరు డబ్బు చెల్లిస్తారు?" అని మరి కొందరు అన్నారు.

కానీ కేవలం మూడు నెలల తర్వాత, కలర్‌ఫుల్ హోప్ కిండర్‌గార్టెన్ ప్రారంభమైంది. తగిన స్థలాన్ని కనుగొనడానికి ఆరు వారాలు పట్టింది.

తన మూడేళ్ల కొడుకును వెంటబెట్టుకుని, మరియా బల్గేరియా రాజధాని సోఫియా అంతటా సాధ్యమయ్యే ప్రదేశాలను సందర్శించింది. ఆమె తన పరిసర ప్రాంతం తప్ప మిగతా అన్నిచోట్లా వెతికింది. ఆమె ఏర్పాటు చేసుకున్న బృందానికి ఆ స్థలం సౌకర్యవంతంగా ఉండాలని కోరుకుంది, కేవలం తన ఇంటి నుండి 15 నిమిషాల నడక దూరంలో ఉంటే చాలనుకున్నది. కానీ ఎవరూ ఆమెకు లీజు ఇవ్వడానికి ముందుకు రాలేదు. ఆమె ఒక కిండర్ గార్టెన్ తెరవాలనుకుంటుందని భవన యజమానులు విన్నప్పుడు, వారు తలలు అడ్డంగా ఊపి, "వద్దు" అని చెప్పారు.

చిన్న పిల్లలు తమ భవనాలను పాడుచేయడం వారికి ఇష్టం లేదు.

మరియా నిరాశ చెందింది. ఆమెకు దేవుని చిత్తం ఏమిటో, తనకు ఎందుకు స్థలం దొరకడం లేదో అర్థం కాలేదు.

ఆమెకు కేవలం ఆరు వారాలు సమయం మాత్రమే మిగిలి ఉండటంతో, మరియా మళ్ళీ ప్రార్థించి, "నేను మా ఇంటి దగ్గరలో కూడా వెతకడం ప్రారంభిస్తాను" అని తనలో తాను అనుకుంది. అప్పుడు, ఆమెకు అదే వీధిలో కొంచెం ముందుకు వెళితే ఒక ఇంటి ప్రకటన కనిపించింది. ఆ భవనాన్ని చూడగానే, దేవుడు తన కోసం సిద్ధం చేసిన స్థలం అదేనని ఆమెకు అర్థమైంది. ఆ ఇంటి యజమానికి కూడా అదే నమ్మకం కలగాలని ఆమె ప్రార్థించింది.

ఆ ఇంటి యజమానురాలు కూడా ఆ ఆలోచనకు సానుకూలంగా ఉన్నట్లు కనిపించడంతో, మరియా తన బృందాన్ని ఆ ఇంటిని చూడటానికి పిలిచింది. ఆ ఇల్లు వారికి నచ్చింది, మరియు ఆ బృందం కూడా యజమానురాలుకి నచ్చింది. ఆ కిండర్ గార్టెన్ తక్కువ నిధులతో, లాభానికి ఎలాంటి హామీ లేకుండా ప్రారంభించిన ఒక ప్రాజెక్ట్ అని అర్థం చేసుకుని, యజమానురాలు ఆ ఇంటిని లీజుకు ఇవ్వడానికి అంగీకరించి, మంచి తగ్గింపును కూడా ఇచ్చారు.

లీజుపై సంతకం చేసే ముందు, ఆ కిండర్ గార్టెన్‌లో సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ విలువలను బోధిస్తారని యజమానురాలు చెప్పాలని మరియాకు తెలుసు. అయితే యజమానురాలు ఎలా స్పందిస్తారోనని ఆమె ఆలోచించింది. కొంతమంది బల్గేరియన్లు ఎడ్వెంటిస్టులను ఒక మత శాఖగా భావించి, వారిని చిన్నచూపు చూసేవారు. మరియా ఒప్పందంపై సంతకం చేయడానికి వెళ్ళిన రోజు,

ఇంటి యజమానురా లి భర్త బైబిల్ చదువుతూ ఉండటం చూసింది. ఆమె దిగ్భ్రాంతి చెందింది. అతను మతం మరియు తత్వశాస్త్రంలో పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ అని తెలిసింది. అప్పుడు మరియా ఒక బల్ల వద్ద కూర్చున్నప్పుడు, యజమానురాలు ఆమె వైపు చూసి, "నువ్వు సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కదా?" అని అడిగింది.

మరియా మరింత దిగ్భ్రాంతి చెందింది. ఆమెకు ఆ విషయం ఎలా తెలిసింది?

యజమానురాలు ఆ కిండర్ గార్టెన్ యొక్క సోషల్ మీడియా పేజీని చూసి, అది సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చికి అనుబంధంగా ఉందని తెలుసుకున్నారు. ఆమెకు ఎడ్వెంటిస్టుల పట్ల చాలా సానుకూల అభిప్రాయం ఉండేది. పియానో టీచర్‌గా, ఆమె చాలా సంవత్సరాలుగా అనేకమంది ఎడ్వెంటిస్ట్ విద్యార్థులకు బోధించారు. తన ఇంటిని ఒక ఎడ్వెంటిస్ట్ కిండర్ గార్టెన్‌కు అప్పగించడానికి సంతోషంగా ఉందని ఆమె చెప్పారు.

ఆ కిండర్ గార్టెన్ సెప్టెంబర్ 15, 2016న ప్రారంభమైంది. దేవుడు ఆ ప్రయత్నాన్ని ఆశీర్వదించాడు, మరియు రెండు సంవత్సరాల తరువాత, అదే పేరుతో కొత్త ప్రదేశంలో రెండవ కిండర్ గార్టెన్ ప్రారంభమైంది. నేడు ఒక కిండర్ గార్టెన్‌లో 16 మంది పిల్లలు మరియు రెండవ దానిలో 14 మంది ఉన్నారు. ఈ రోజు వరకు, మరియా మరియు మొదటి కిండర్ గార్టెన్ యజమానురాలు ఆత్మీయ స్నేహాన్ని కొనసాగిస్తున్నారు. వారు మాట్లాడుకున్న ప్రతిసారీ, యజమానురాలు , "మీరు చాలా భిన్నంగా ఉన్నారు. దేవుడు మీ జీవితంలో పనిచేస్తున్నాడు," అని అంటారు.

మరియా మరియు ఆమె బృందం యజమానురాలు మరియు ఆమె భర్త కోసం క్రమం తప్పకుండా ప్రార్థిస్తారు."వారికి సొంత పిల్లలు లేరు," అని మరియా చెప్పింది. "ఈ భవనాన్ని మాకు లీజుకు ఇవ్వడం వల్ల తమ జీవితానికి ఒక అర్థం, సంతృప్తి లభిస్తున్నాయని వారు చెబుతారు. వారు ఎల్లప్పుడూ మాకు మద్దతు ఇస్తారు. మా ద్వారా వారి జీవితాల కోసం దేవునికి ఒక ప్రణాళిక ఉందని మాకు తెలుసు, మరియు మేము మా ప్రార్థనలలో వారి కోసం విజ్ఞాపన చేస్తూనే ఉంటాము."

ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానుకలలో కొంత భాగం, కలర్‌ఫుల్ హోప్ కిండర్ గార్టెన్ తమ అద్దె భవనాలలో ఒకదాని నుండి సోఫియాలోని సొంత భవనంలోకి మారడానికి వీలు కల్పిస్తుంది. బల్గేరియాలో జీవితాలను మార్చే ఈ ప్రాజెక్‌లో భాగమైనందుకు మీకు ధన్యవాదాలు.